# పిఠాపురంలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**- భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన ఐ శ్రీనివాస్ యువతకు సందేశం**





**పెన్ పవర్ ప్రతినిధి (పిఠాపురం,) సెప్టెంబర్ 02,** పిఠాపురంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. పిఠాపురం పాదగయ్య సెంటర్ నుంచి జాతీయ రహదారి మీదుగా పట్టణంలోని ఆర్ఆర్బీ హెచ్ఆర్ క్రీడా ప్రాంగణానికి ర్యాలీ చేరుకుంది. ఈ సందర్భంగా పిఠాపురం పట్టణంలో పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఆర్ఆర్బీ హెచ్ ఆర్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదికకు జై కొట్టు వేదికగా నామకరణం చేశారు. ఈ వేదిక వద్దకు అధిక సంఖ్యలో జనసేన నాయకులు కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. యువతలోని ఉత్సాహం, పోరాట స్ఫూర్తి, ఐక్యతను ప్రతిబింబించేలా పిడికిలి బిగించి జైకొట్టే రూపకల్పనతో 'జై కొట్టు' ప్రత్యేక లోగోను రూపొందించారు. కార్యక్రమం కోసం ప్రత్యేకంగా రూపొందించిన గీతం యువతను విశేషంగా ఆకట్టుకుంది. గీతానికి యువత ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు. అనంతరం పార్టీ నాయకులు, జనసైనికుల సమక్షంలో మంత్రి నాదెండ్ల మనోహర్ కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేదికపై ఏర్పాటు చేసిన భారీ స్క్రీన్ మీద పవన్ కళ్యాణ్ ఇచ్చిన సందేశం యువతను ఆకట్టుకుంది. మంత్రి నాదెండ్ల మనోహర్, ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ చేసిన ప్రసంగాలు యువతలో స్ఫూర్తిని నింపాయి.



ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, కాకినాడ జిల్లా జనసేన అధ్యక్షుడు తుమ్మల రామస్వామి, పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, ఏపీ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ తలాటం సత్య, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చల్లా లక్ష్మి, పిఠాపురం నియోజకవర్గ పార్టీ కమిటీ సభ్యుడు ఓదూరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
కాకినాడ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

# ప్రజా హృదయాలలో చిరస్మరణీయుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి.

**-ఒమ్మంగిలో మహానేత 17వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు**



**ప్రత్తిపాడు,పెన్ పవర్, సెప్టెంబర్, 02:**దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో వైఎస్సార్‌కు ఘన నివాళులు అర్పించారు.ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముద్రగడ గిరిబాబు సూచనల మేరకు,మండల పార్టీ అధ్యక్షుడు రామిశెట్టి బుల్లిరామకృష్ణ (నాని) ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వైఎస్సార్ సేవలను నాయకులు స్మరించుకున్నారు.ఈ సందర్భంగా రామిశెట్టి నాని మాట్లాడుతూ పేదలకు భరోసా,రైతులకు అండగా నిలిచి,విద్యార్థులకు విద్యా అవకాశాలు కల్పించడంతో పాటు ప్రజారోగ్యానికి ప్రాధాన్యమిస్తూ సంక్షేమానికి పెద్దపీట వేసిన మహానేతగా వైఎస్సార్‌ను కొనియాడారు.ఆయన ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయన్నారు.పదవి ముగిసినా,కాలం గడిచినా ప్రజల హృదయాల్లో వైఎస్సార్ స్థానం చెక్కుచెదరదని అన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కొప్పన గంగారావు, గిడుతూరి శ్రీరాములు,దారా నూకరాజు,కొప్పన నాయుడు,రామకుర్తి సత్యరాజా,అర్జంపూడి పెదకాపు,షేక్ ఇస్మాయిల్,బోనాల వెంకటేష్,సూరవరపు ఏసుబాబు తదితర వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైఎస్సార్‌కు ఘన నివాళులు అర్పించారు.

# పవన్ జన్మదిన వేడుకల్లో జనసేన జోష్

**ఆత్రేయపురం మండలంలో హోరెత్తిన బైక్ ర్యాలీ.. గ్రామగ్రామాన కేక్ కటింగ్స్**





**ఆత్రేయపురం పెన్ పవర్ సెప్టెంబర్ 2** జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు బుధవారం ఆత్రేయపురం మండలంలో కూటమి శ్రేణుల ఆధ్వర్యంలో అట్టహాసంగా సాగాయి. గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ జెండాలు రెపరెపలాడగా.. అభిమానులు, కార్యకర్తల నినాదాలతో పలు గ్రామ సెంటర్లు సందడిగా మారాయి. జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా సేవా కార్యక్రమాలతో మమేకం చేశారు.వాడపల్లి కొత్త వంతెన వద్ద నుంచి ప్రారంభమైన భారీ బైక్ ర్యాలీ ఆత్రేయపురం, పులిదిండి, వెలిచేరు, బొబ్బర్లంక మీదుగా ర్యాలి వరకు ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహనాలతో నిర్వహించిన ఈ ర్యాలీ కూటమి శ్రేణుల్లో నెలకొన్న ఉత్సాహాన్ని ప్రతిబింబించింది. మార్గమధ్యంలోని గ్రామాల్లో అభిమానులు, కార్యకర్తలు ర్యాలీకి స్వాగతం పలికారు.

మండల టీడీపీ అధ్యక్షులు కూసంపూడి రామకృష్ణంరాజు, రాష్ట్ర టీఎన్‌టీయూసీ కార్యనిర్వాహక కార్యదర్శి ముళ్లపూడి భాస్కరరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు వెచ్చా అనిల్ కుమార్, నీటి సంఘం అధ్యక్షులు జుజ్జువరపు హరిబాబు, మండల టీడీపీ ఉపాధ్యక్షులు తోట రజిని, సొసైటీ అధ్యక్షులు నాగిరెడ్డి సత్యనారాయణ తదితరుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.

**గ్రామగ్రామాన వేడుకల సందడి**

మండలంలోని ప్రతి గ్రామ సెంటర్‌లోనూ భారీ కేక్‌లను కట్ చేస్తూ పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిమాన నేతపై ఉన్న ఆదరణను చాటుకున్నారు. పలుచోట్ల సంబరాలు, నినాదాలతో పండుగ వాతావరణం నెలకొంది.

రాష్ట్ర ప్రయోజనాల కోసం నిరంతరం శ్రమిస్తున్న పవన్ కళ్యాణ్‌కు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని, ప్రజా జీవితంలో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని కూటమి నాయకులు ఆకాంక్షించారు. ప్రజా సేవను కేంద్రబిందువుగా చేసుకుని రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని వారు పేర్కొన్నారు.జన్మదిన వేడుకల సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య కనిపించిన ఉత్సాహం ఆత్రేయపురం మండలంలో పవన్ కళ్యాణ్ పట్ల ఉన్న అభిమానాన్ని, పార్టీ శ్రేణుల్లో నెలకొన్న ఉత్సాహాన్ని ప్రతిబింబించింది.

# 55 గణిత చదరాలతో పవన్ కల్యాణ్‌కు సాయి వంశీ జన్మదిన శుభాకాంక్షలు

| | | | |
|---|---|---|---|
| 20 | 6 | 17 | 12 |
| 16 | 13 | 19 | 7 |
| 10 | 15 | 8 | 22 |
| 9 | 21 | 11 | 14 |

**అభిమానాన్ని వినూత్నంగా చాటుకున్న బాల గణితావధాని**

**గండేపల్లి, పెన్ పవర్ సెప్టెంబర్ 2,** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, అటవీ--పర్యావరణ శాఖ మంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ 55వ జన్మదినాన్ని పురస్కరించుకుని బాల గణితావధాని, భారత్ బాల భూషణ్ అవార్డు గ్రహీత తోటకూర సాయి వంశీ వినూత్న రీతిలో శుభాకాంక్షలు తెలిపారు.

పవన్ కల్యాణ్ వయస్సు 55 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 55 రకాల గణిత చదరాలను రూపొందించారు. ఈ చదరాల్లో నిలువు వరుసలు, అడ్డ వరుసలు, కర్ణాల సంఖ్యల మొత్తాలు 55 వచ్చే విధంగా గణిత సమీకరణాలను రూపొందించడం విశేషం. చదరంలోని ఏ నాలుగు సంఖ్యలను కలిపినా వాటి మొత్తం 55 వచ్చేలా రూపొందించినట్లు సాయి వంశీ తెలిపారు.

గణితంపై తనకున్న ప్రతిభను, పవన్ కల్యాణ్‌పై ఉన్న అభిమానాన్ని వినూత్నంగా చాటుకున్న సాయి వంశీని పలువురు అభినందించారు. ప్రస్తుతం బెంగళూరుకు చెందిన ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ క్యాప్‌జెమినీలో సాయి వంశీ ఉద్యోగం చేస్తున్నారు.



# కుమారపురంలో ఘనంగా పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు





**మెగా రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా రక్తదానం చేసిన జనసైనికులు**

**పెన్ పవర్ ప్రతినిధి (పిఠాపురం), సెప్టెంబర్ 02,** పిఠాపురం నియోజకవర్గం కుమారపురం గ్రామంలో జనసేన పార్టీ నాయకులు, జనసైనికుల ఆధ్వర్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ అభయ బ్లడ్ సెంటర్ సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

ఈ శిబిరంలో పలువురు జనసైనికులు, యువత స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం నాయకులు, జనసైనికులు కేక్ కట్ చేసి పవన్ కల్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవన్ కల్యాణ్ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, భవిష్యత్తులో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలకు మంచి చేయాలనే తపనతో, సేవాభావంతో పవన్ కల్యాణ్ ముందుకు సాగుతున్న తీరు తమకు స్ఫూర్తినిస్తోందన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం ఎల్లప్పుడూ ఆయన నాయకత్వంలో పనిచేస్తామని తెలిపారు.

ఆపదలో ఉన్న వారికి రక్తదానం ద్వారా ప్రాణదాతలుగా నిలవాలనే ఉద్దేశంతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు.

కార్యక్రమానికి సహకరించిన నియోజకవర్గ జనసేన నాయకులు, జనసైనికులు, కుమారపురం గ్రామ జనసైనికులు, గ్రామస్తులు, శ్రీ అభయ బ్లడ్ సెంటర్ నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




# రౌతులపూడి లో గ్రామంలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు....





**శంఖవరం /రౌతులపూడి పెన్ పవర్, సెప్టెంబర్ 2:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ప్రత్తిపాడు నియోజవర్గ సమన్వయకర్త మేడిశెట్టి సూర్య కిరణ్ బాబి ఆదేశాల మేరకు రౌతులపూడి గ్రామాల్లో సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు.

జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఎన్నో సేవా కార్యక్రమం చేశారు

ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ రాజకీయ నాయకుడిగానే కాకుండా మానవతావాదిగా ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అన్నారు. ఆయన సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రతి కార్యకర్త సామాజిక సేవలో భాగస్వామి కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,యువత, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పిఠాపురానికి భారీగా తరలివెళ్లిన జనసైనికులు





**కాకినాడ రూరల్ , పెన్ పవర్,సెప్టెంబర్ 2:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలు పిఠాపురంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కాకినాడ నుంచి జనసైనికులు భారీ సంఖ్యలో మోటార్‌సైకిల్ ర్యాలీలతో తరలివెళ్లారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ నివాసం వద్ద నుంచి పెద్ద సంఖ్యలో జనసైనికులు మోటార్‌సైకిళ్లపై ర్యాలీగా పిఠాపురానికి బయలుదేరారు. అలాగే కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ నేతృత్వంలో పలువురు జనసేన నాయకులు,కార్యకర్తలు పిఠాపురం చేరుకున్నారు. కాకినాడ--పిఠాపురం ప్రధాన రహదారి పొడవునా పవన్ కళ్యాణ్ చిత్రాలతో ఏర్పాటు చేసిన బ్యానర్లు, ఫ్లెక్సీలు అభిమానులు, కార్యకర్తలను ఆకట్టుకున్నాయి.పిఠాపురంలోని ఆర్ఆర్‌బీహెచ్ఆర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన జన్మదినోత్సవ వేడుకల్లో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర యువజన సంఘాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించి, దానికి సంబంధించిన లోగోను స్క్రీన్‌పై ఆవిష్కరించారు.'జనసేన జై కొట్టు' నినాదంతో యువజన సంఘం అన్ని రంగాల్లోని జనసైనికులకు అధిక భాగస్వామ్యం కల్పించేలా పనిచేస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చి వేడుకల్లో పాల్గొన్న జనసేన నాయకులు,కార్యకర్తలు, అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, కుడా చైర్మన్ తలాటం సత్య తదితరులు పాల్గొన్నారు.

## గిన్నిస్ వరల్డ్ రికార్డ్ పొందిన కరాటే మాస్టర్ డాక్టర్ టీవీవీ రమణ





**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 2 :** కాకినాడ జిల్లా జగ్గంపేటకు చెందిన కరాటే మాస్టర్ బ్లాక్ బెల్ట్ 6వ డాన్ డాక్టర్ తాండ్రోతు వీర వెంకటరమణ కరాటే లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించారు. ఈ సందర్భంగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ 2026 ఏప్రిల్ 26న గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హైదరాబాద్ రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. ఖమ్మం కలెక్టర్ దివాకర్ చేతుల మీదుగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ తీసుకున్నానన్నారు. అదే కాకుండా గౌరవ డాక్టరేట్ 2025 నవంబర్ నెలలో రావడం జరిగింది. 1986 నుండి కరాటే మాస్టర్ గా సేవలు అందిస్తూ గవర్నమెంట్ హైస్కూల్ నుండి అన్ని స్కూల్లో కరాటే నేర్పిస్తూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి కరాటే పోటీలలో కొన్ని వేల మెడల్స్ సాధించే విధంగా ట్రైనింగ్ ఇచ్చాను. 2017 నుండి ఇన్చార్జిగా కాకినాడ జిల్లా కోనసీమ ఈస్ట్ గోదావరి జిల్లాలలో గవర్నమెంట్ హైస్కూల్లో ఆడపిల్లలకు సెల్ఫ్ డిఫెన్స్ క్లాసెస్ మాస్టర్ ద్వారా ఇప్పించడం జరుగుతుంది. 2001 నుండి జిమ్ కోచ్ గా పవర్ లిఫ్టింగ్ వెయిట్ లిఫ్టింగ్ బాడీ బిల్డింగ్ డీ ఫిట్నెస్ జిమ్ నుండి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి జాతీయస్థాయి పోటీలకు విద్యార్థులను పంపిస్తున్నాం. 2004 నుండి జూడో ఒలంపిక్ గేమ్ కోచింగ్ ఇస్తూ జిల్లాస్థాయి రాస్త్రాయి జాతీయస్థాయి పోటీలకు స్టూడెంట్స్ ని ప్రతి సంవత్సరం 100 పైగా జూడో పోటీలకు స్టూడెంట్స్ ని పంపిస్తున్నాం. మరి ఎన్నో మెడల్స్ సాధించారు. రాష్ట్ర స్థాయి టీం ఛాంపియన్షిప్ ప్రతి సంవత్సరం జూనియర్ సీనియర్లు టీం ఛాంపియన్ మన జిల్లాకు రావడం గర్వకారణమన్నారు. ఆంధ్ర, జెఎన్టియు, నన్నయ యూనివర్సిటీ జూడో బోర్డు నెంబర్ గా సేవలు అందిస్తున్నాం. స్పోర్ట్స్ అథారిటీ ద్వారా డి ఫిట్నెస్ జిమ్ ద్వారా కరాటి కోచింగ్ ద్వారా ఫిట్నెస్ ద్వారా 100 మంది పైగా గవర్నమెంట్ ఉద్యోగాలు మా స్టూడెంట్స్ సాధించారు. అంతేకాకుండా నా స్టూడెంట్స్ 28 మంది బ్లాక్ బెల్ట్ నా ద్వారా తీసుకున్నారు. 40 సంవత్సరాల నుండి ఉచితంగా కరాటే, జూడో కోచింగ్ గవర్నమెంట్ హైస్కూల్ లో, జూడో కోచింగ్ డీ ఫిట్నెస్ జిమ్ వెయిట్ లిఫ్టింగ్ పవర్ లిఫ్టింగ్ బాడీ బిల్డింగ్ కోచింగ్ ఇస్తూ ఉన్నామని వెంకటరమణ తెలియజేశారు.

# సముద్ర తీర భద్రతను మరింత కఠినతరం చేయాలి





**కాకినాడ, పెన్ పవర్,సెప్టెంబర్ 2:** జిల్లాలో మత్స్యకారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సముద్ర తీర భద్రతను మరింత పటిష్టం చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి డా.డి. తిప్పేనాయక్ అధికారులను ఆదేశించారు.బుధవారం కాకినాడ కలెక్టరేట్‌లో డీఆర్వో అధ్యక్షతన జిల్లా స్థాయి కోస్టల్ సెక్యూరిటీ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో తీర ప్రాంత భద్రత, మత్స్యకారుల రక్షణ, తీర ప్రాంతాల అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై చర్చించారు.కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ విశాఖపట్నం డీఎస్పీ ఎస్. కిరణ్‌కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ, తీర ప్రాంత భద్రతను పటిష్టం చేసేందుకు మత్స్యశాఖ, మెరైన్ పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యమైన ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల వద్ద మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లే సమయంలో, తిరిగి వచ్చే సమయంలో విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్లు, సాగర మిత్రలు పర్యవేక్షణ చేయాలన్నారు. సముద్ర గస్తీని ముమ్మరం చేయడంతోపాటు అత్యవసర సహాయక చర్యలకు అవసరమైన రక్షణ పరికరాలను మెరైన్ పోలీస్ సిబ్బందికి అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.లైఫ్ జాకెట్లు, లైఫ్ బాయ్స్,రెస్క్యూ త్రో బ్యాగ్‌లతో కూడిన తాళ్లు,స్విమ్మింగ్ సూట్లు,అక్వాటిక్ డ్యూటీ వేర్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.పోలీస్ స్టేషన్లలో కంప్యూటర్ వ్యవస్థలు,సమాచార మార్పిడి, అత్యవసర సేవా పరికరాలు 24 గంటలూ పనిచేసేలా బ్యాకప్ బ్యాటరీలతో యూపీఎస్ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు.

కాకినాడ ఎన్టీఆర్ బీచ్ వద్ద రద్దీ రోజుల్లో ప్రజలను అప్రమత్తం చేసేందుకు పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్స్,వాచ్ టవర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా హెచ్చరించడం, అలల ఉధృతిపై ముందస్తు సమాచారం అందించడం, అత్యవసర ప్రకటనలు చేయడంలో పబ్లిక్ అడ్రసింగ్ వ్యవస్థలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. వాచ్ టవర్ల ద్వారా సముద్ర తీరంలో జరిగే ప్రమాదాలను త్వరగా గుర్తించి స్పందించే అవకాశం ఉంటుందన్నారు.

వారాంతాలు,సెలవు రోజులు, పండుగ సమయాల్లో తీర ప్రాంతాలకు భారీగా వచ్చే ప్రజలను దృష్టిలో ఉంచుకుని ప్రొఫెషనల్ స్విమ్మర్లు, లైఫ్‌గార్డులను నియమించాలని డీఆర్వో సూచించారు. ఎన్టీఆర్ బీచ్, సూర్యారావుపేట బీచ్‌తో పాటు ఇతర బీచ్ ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.తీర ప్రాంత ప్రజల రక్షణే ప్రధాన లక్ష్యంగా సమన్వయంతో చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.సమావేశంలో సీపీఓ పి. త్రినాథ్, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు హెచ్‌సీఎస్ మహమ్మద్ ఫిరోజ్ హుస్సేన్,తాళ్లరేవు ఏడీఎఫ్ వి. అనురాధ,కేఎస్‌పీఎల్ ముఖ్య భద్రతా అధికారి ఎన్.ఎల్.శ్రీనివాస్,ఫారెస్ట్ రేంజ్ అధికారి సి.శ్రీదీప్తి,వాకలపూడి కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ సీఐ టి. రామ్మోహన్ రెడ్డి,ఎస్ఐ పి.సురేష్, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి బి. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అందమైన చిరునవ్వుకు దంతాల ఆరోగ్యమే ప్రధానం: డా. అడ్డాల



**కాకినాడ, పెన్ పవర్,సెప్టెంబర్ 2:** అందమైన చిరునవ్వుకు దంతాల ఆరోగ్యం ఎంతో ముఖ్యమని ప్రముఖ దంత వైద్యులు డా.అడ్డాల సత్యనారాయణ అన్నారు. కాకినాడ సాలిపేటలోని పైండా సత్తిరాజు మున్సిపల్ కార్పొరేషన్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆయుష్మాన్ భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాఠశాల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా జిల్లా ఉపాధ్యాయులకు దంత ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా డా.అడ్డాల సత్యనారాయణ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా దంతాలను ఆరోగ్యంగా,బలంగా ఉంచుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఉదయం నిద్రలేచిన తర్వాత, రాత్రి పడుకునే ముందు తప్పనిసరిగా బ్రష్ చేయాలని సూచించారు.మృదువైన బ్రష్‌ను ఉపయోగించి దంతాలపై వృత్తాకారంలో కనీసం రెండు నిమిషాల పాటు బ్రష్ చేయాలని,పళ్ల మధ్య ఇరుక్కున్న ఆహార పదార్థాలను తొలగించేందుకు రోజుకు ఒకసారి డెంటల్ ఫ్లాస్ ఉపయోగించడం మంచిదని తెలిపారు.

ఫాస్ట్‌ఫుడ్స్,చక్కెర పదార్థాలు, కూల్‌డ్రింక్స్,చాక్లెట్లు దంతాల ఎనామిల్‌ను దెబ్బతీసే అవకాశం ఉన్నందున వీటిని తీసుకున్న వెంటనే నోటిని శుభ్రంగా పుక్కిలించాలని సూచించారు.తగినంత నీరు తాగడం వల్ల నోటిలో లాలాజల ఉత్పత్తి పెరిగి దంతాలు పుచ్చిపోకుండా రక్షణ లభిస్తుందని తెలిపారు.ప్రతి ఆరు నెలలకు ఒకసారి దంత వైద్యుడిని సంప్రదించి చెకప్ చేయించుకోవడం శ్రేయస్కరమన్నారు.అనంతరం ఉపాధ్యాయులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సుమారు ఉపాధ్యాయులతో పాటు డిప్యూటీ డీఈఓ కె.వి.సత్యనారాయణ, కాజులూరు ఎంఈఓ డి.డేవిడ్, కాకినాడ అర్బన్ ఎంఈఓ రవి, జిల్లా సైన్స్ ఆఫీసర్ కేసరి శ్రీనివాసరావు, జిల్లా రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

# జలహారతికి వెళ్లే బస్సులు జెండా ఊపి బస్సులు ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యప్రభ




**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్, సెప్టెంబర్, 02:** స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు.అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలో పోలవరం ఎడమ కాలువ నీటి విడుదల సందర్భంగా నిర్వహించిన జలహారతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,రాష్ట్ర మంత్రులతో కలిసి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పాల్గొన్నారు.ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కార్యక్రమంలో భాగంగా పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలను అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు .ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి సభా స్థలికి వెళ్లే బస్సులను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్,అధికారులు,ప్రజాప్రతినిధులు,కూటవి ి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు





**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 2 :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జగ్గంపేట నియోజకవర్గ వ్యాప్తంగా జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ముందుగా కిర్లంపూడి మండలం రామచంద్రపురంలోని తుమ్మలపల్లి రమేష్ స్వగృహం నుంచి కిర్లంపూడి మండల జనసైనికులతో కలిసి భారీ ర్యాలీ ప్రారంభమైంది. ఈ ర్యాలీ జగ్గంపేట టౌన్‌లోని రావులమ్మ తల్లి ఆలయం వద్దకు చేరుకుంది. రావులమ్మ తల్లి ఆలయం వద్దకు జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన జనసైనికులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరుకుని ఒకచోట కలుసుకున్నారు. అనంతరం అందరూ కలిసి రావులమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ప్రజలకు మరింత సేవలందిస్తూ ముఖ్యమంత్రి పదవిని అధిరోహించాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం నాలుగు మండలాల జనసైనికులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి భారీ ర్యాలీగా జగ్గంపేట టౌన్ మొత్తం తిరిగి పాత పోలీస్ స్టేషన్ సెంటర్‌కు చేరుకున్నారు. అక్కడ పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని 54 కేజీలతో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను తుమ్మలపల్లి రమేష్ కట్ చేసి జనసైనికులు, అభిమానులతో కలిసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ అనంతరం అక్కడి నుంచి భారీ ర్యాలీగా రామవరం, బూరుగుపూడి, తామరడ, బ్రిడ్జి, రామచంద్రపురం, వీరవరం, రాజుపాలెం మీదుగా పిఠాపురం చేరుకుని అక్కడ నిర్వహించిన పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు, జనసేన పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా 84 గ్రామాల్లో జనసైనికుల కృషితో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. పలు గ్రామాల్లో వితంతువులకు నిత్యావసర సరుకుల పంపిణీ, పేదలకు దుప్పట్ల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు తదితర సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని పేదలు, నిరుపేదలు, ఆపన్నులకు అండగా నిలవడమే జనసేన పార్టీ లక్ష్యమని అన్నారు. పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలోని 84 గ్రామాల్లో జనసైనికులు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని తుమ్మలపల్లి రమేష్ పేర్కొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# పిఠాపురంలో 365 రోజుల 'పిక్--4 క్రాప్'కు శ్రీకారం



**కాకినాడ/పిఠాపురం, పెన్ పవర్,సెప్టెంబర్ 2:** ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని ప్రజాసేవకు అంకితం చేస్తూ 'ఆరోగ్య పిఠాపురం' లక్ష్యంగా 365 రోజుల 'పిక్--4 క్రాప్' (పవన్ ఇనిషియేటివ్ కేర్--4 క్యాన్సర్ రీచ్ అవుట్ ప్రోగ్రామ్) కార్యక్రమానికి బుధవారం శ్రీకారం చుట్టారు. పిఠాపురం కుమారపురంలోని గోగుల్ గ్రాండ్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, పాడా పీడీ డా.ఎన్.వి. శివరాం ప్రసాద్‌తో కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.డా. బుర్రా దివ్యరాజ్ ఆధ్వర్యంలో,డా.గన్ని భాస్కరరావు మార్గదర్శకత్వంలో, డా. తరుణ్ పర్యవేక్షణలో పీ4 (జీరో పావర్టీ) భాగస్వామ్యంతో ఎస్‌హెచ్ ఫౌండేషన్, నియో-జీఎస్ఎల్ సంస్థలు,ఆసుపత్రుల సంయుక్త సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ,ప్రజాప్రతినిధుల జన్మదిన వేడుకలను కేవలం ఉత్సవాలకే పరిమితం చేయకుండా బృహత్తర ప్రజారోగ్య కార్యక్రమాలుగా నిర్వహించడం అభినందనీయమన్నారు. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధిపై ప్రజల్లో ముందస్తు అవగాహన కల్పించడంతోపాటు ప్రతి ఒక్కరూ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకునేలా ప్రోత్సహించడం అవసరమని తెలిపారు. ప్రభుత్వం,అధికార యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేసినప్పుడే సంపూర్ణ ఆరోగ్య సమాజం సాధ్యమవుతుందని పేర్కొంటూ కార్యక్రమ నిర్వాహకులు, వైద్య నిపుణులను అభినందించారు.

డా.బుర్రా దివ్యరాజ్ మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ జన్మదినం ఒక్కరోజు జరిగే వేడుకగా కాకుండా ప్రజల కోసం సేవ నిరంతరం కొనసాగాలనే సంకల్పంతో 'ఆరోగ్య పిఠాపురం' దిశగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఏడాది పొడవునా పిఠాపురం నియోజకవర్గంలో క్యాన్సర్‌పై అవగాహన,నివారణ,ముందస్తు గుర్తింపుపై కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ప్రధానంగా నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్లకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.పొగాకు,మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి, పరీక్షల్లో వ్యాధి లక్షణాలు గుర్తించిన వారికి రిఫరల్, తదుపరి వైద్య సేవలు, చికిత్సకు మార్గదర్శకత్వం అందిస్తామని వివరించారు.కార్యక్రమ ప్రారంభోత్సవం సందర్భంగా సాధారణ వైద్యం, ఎముకల వైద్యం, స్త్రీ వైద్యం, దంత వైద్యం, క్యాన్సర్ వైద్య నిపుణులతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో అవసరమైన రోగులకు ఉచిత పరీక్షలు నిర్వహించడంతోపాటు తక్షణ చికిత్స,మందులు అందజేశారు. కార్యక్రమంలో పిఠాపురం కమిషనర్ రాజేశ్వరరావు,వైద్యులు,నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## కొమ్ముల కన్నబాబు నివాసానికి ముఖ్యమంత్రి ప్రోగ్రాం కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్



**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్, సెప్టెంబర్ 02:**ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రోగ్రాం కో ఆర్డినేటర్,మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ ప్రత్తిపాడులో రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల శాఖ వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు నివాసానికి విచ్చేశారు.ఈ సందర్భంగా కొమ్ముల కన్నబాబు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికి సన్మానించారు.అమరాది వెంకటరావు,మదినే దొరబాబు,పోలిశెట్టి శ్రీను,ముత్యాల రాంబాబు,రావూరి తాతాజీ,మదినే స్వామి తదితరులు పెందుర్తి వెంకటేష్‌ను కలిసి ఆత్మీయంగా పలకరించారు.ఈ సందర్భంగా పెందుర్తి వెంకటేష్,కొమ్ముల కన్నబాబు మధ్య ఉన్న సుదీర్ఘ రాజకీయ,వ్యక్తిగత అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ గతంలో కలిసి పనిచేసిన సందర్భాలను నెమరువేసుకున్నారు.చాలాకాలం తర్వాత ఆత్మీయంగా కలుసుకున్న నాయకులు పరస్పరం యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ప్రస్తుత రాజకీయ పరిస్థితులు,పార్టీ బలోపేతం, నియోజకవర్గ అభివృద్ధి తదితర అంశాలపై స్నేహపూర్వకంగా చర్చించుకున్నారు.

## గొల్లపాలెంలోఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు






**కాజులూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 2:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను కాజులూరు , గొల్ల పాలెం గ్రామాల్లో సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. కూటమి పార్టీ సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం ముఖ్య అతిథిగా పాల్గొని జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని కాజులూరులో జనసేన నాయకుడు అన్యం శ్రీరాం గొల్లపాలెంలో దేగల సతీష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి పేదలకు చీరలు పంపిణీ చేశారు. కాజులూరులో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యా కిట్లు అందజేయగా,గొల్లపాలెంలో పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ,పవన్ కళ్యాణ్ రాజకీయ నాయకుడిగానే కాకుండా మానవతావాదిగా ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అన్నారు. ఆయన సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రతి కార్యకర్త సామాజిక సేవలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జనసేన, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,యువత, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో వైయస్సార్ వర్ధంతి



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 2:** దివంగత మాజీ సీఎం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి జగ్గంపేటలో వైఎస్సార్ సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. జగ్గంపేట వైసీపీ కార్యాలయంలో వైసిపి ఇన్చార్జ్ తోట నరసింహం, రాష్ట్ర విద్యార్థి విభాగం జోన్ 2 వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీ రాంజీ వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జగ్గంపేట మెయిన్ రోడ్ లో ఉన్న వైయస్సార్ నిలువెత్తు విగ్రహానికి రాష్ట్ర విద్యార్థి విభాగం జోన్ 2 వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీ రాంజీ చేతుల మీదుగా జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తోట నరసింహం మాట్లాడుతూ వైఎస్సార్ పాదయాత్ర చేసి పేద, మధ్యతరగతి ప్రజల కష్టాలు తెలుసుకొని వారి కోసం పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు, రూ.2కే కిలో బియ్యం ప్రజలకు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండల వైసీపీ అధ్యక్షుడు రావుల గణేష్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది' కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి.



**కిర్లంపూడి,పెన్ పవర్,సెప్టెంబర్, 02:** పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధామాధురి పిలుపునిచ్చారు

కిర్లంపూడి మండలం రామకృష్ణాపురం గ్రామంలో ఏఓ సుధామాధురి ఆధ్వర్యంలో బుధవారం 'పొలం పిలుస్తుంది' కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా వరి పంట పొలాలను వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించారు.పంటలో ఆకు నల్లి ఉధృతి అధికంగా ఉన్నట్లు గుర్తించారు.ఈ సందర్భంగా ఏఓ నాగం సుధామాధురి మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణం వేడిగా ఉండటంతో ఆకు నల్లి ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఆకు నల్లి గుర్తించిన వెంటనే ఎకరానికి ప్రొపినోఫాస్ 400 మిల్లీలీటర్లను లీటరు నీటికి 2 మిల్లీలీటర్ల చొప్పున కలిపి,పొలం మొత్తం తడిచేలా పిచికారీ చేసుకోవాలని సూచించారు.పంట సాగు చేస్తున్న రైతులందరూ రైతు ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు.వ్యవసాయ శాఖ ద్వారా వివిధ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు రైతు నమోదు సంఖ్య (ఫార్మర్ ఐడీ) తప్పనిసరి చేసినందున ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కంటా శ్రీను,వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) సీతారామమూర్తితో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆదరణే గురువు ఆభరణం..



**శంఖవరం పెన్ పవర్ సెప్టెంబర్ 02:-** విద్యార్థుల ప్రేమాభిమానాలే గురువుకు నిజమైన అభినందనని మండలం విద్యాశాఖ అధికారి గోవిందరావు అన్నారు. శంఖవరం మండలం లో శృంగధార మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు సోమంచి శ్రీనివాస సుబ్రహ్మణ్యం ఉద్యోగ విరమణ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రధానోపాధ్యాయురాలు ఎం నాగ చాందిని ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు పెదమల్లాపురం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు టి. రాజబాబు, యూటీఎఫ్ కాకినాడ జిల్లా కార్యదర్శి తోట సీతారామయ్య, సీనియర్ ఉపాధ్యాయులు గుండు నూకరాజు, స్వరాజ్యలక్ష్మి, బాబురావు, సన్యాసి రావు, పలువురు ఉపాధ్యాయులు మాట్లాడి సుబ్రహ్మణ్యం సేవలను ప్రశంసి సత్కరించారు.

## ఉద్యోగ సాధనకు 'ప్రొఫెషనల్ కమ్యూనికేషన్' కీలకం

**ఆదిత్య విశ్వవిద్యాలయంలో ఐదు రోజుల ఆన్‌లైన్ సర్టిఫికేషన్ కోర్సు ముగింపు**




**గండేపల్లి,పెన్ పవర్, సెప్టెంబర్ 2, పెన్ పవర్:**గండేపల్లి మండలం సూరంపాలెంలోని ఆదిత్య విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో 'ప్రొఫెషనల్ కమ్యూనికేషన్ ఽ ఎంప్లాయబిలిటీ స్కిల్స్' అంశంపై ఐదు రోజులపాటు నిర్వహించిన ఆన్‌లైన్ సర్టిఫికేషన్ కోర్సు విజయవంతంగా ముగిసింది.

ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ప్రో-వైస్ ఛాన్సలర్ (స్ట్రాటజీ అండ్ పార్ట్‌నర్‌షిప్) డా. రవి తంగజం మాట్లాడుతూ.. విద్యార్థుల్లో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు.

రిసోర్స్ పర్సన్లు డా. టి. నీలిమ, డా. మారియా అస్లాం, డా. ఫైజాన్ షబ్బీర్, డా. ఫైజా అబ్బాసీ మాట్లాడుతూ.. ప్రొఫెషనల్ కమ్యూనికేషన్, ఎంప్లాయబిలిటీ స్కిల్స్ కేవలం ఉద్యోగం సాధించేందుకు మాత్రమే కాకుండా విద్య, పరిశోధన, బోధన, వ్యక్తిగత అభివృద్ధిలోనూ కీలకపాత్ర పోషిస్తాయని వివరించారు.

కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ బిజినెస్ అసోసియేట్ డీన్ డా. బి. సౌజన్య, ఆదిత్య లెర్నింగ్ అకాడమీ కో-ఆర్డినేటర్ డా. ఐ. వీరాంజనేయులు, స్కూల్ ఆఫ్ బిజినెస్ ఏరియా చైర్ (జనరల్ మేనేజ్‌మెంట్) డా. ఫైజాన్ షబ్బీర్, డిపార్ట్‌మెంట్ కో-ఆర్డినేటర్ డా. వి. వెంకటేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.ఽ

## ఋతుక్రమంపై అపోహలు వీడాలి.. పరిశుభ్రతే ఆరోగ్యానికి రక్ష

**కోటపాడు జెడ్పీ పాఠశాలలో ఆదిత్య విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ అవగాహన**




**గండేపల్లి, సెప్టెంబర్ 02, పెన్ పవర్:**ఆదిత్య విశ్వవిద్యాలయం దత్తత గ్రామమైన కోటపాడులోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్--8, స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో గ్రామీణ పాఠశాల విద్యార్థినులకు ఋతుక్రమ పరిశుభ్రత, శానిటరీ ప్యాడ్ల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ డాక్టర్ రవి కె. తంగ్‌జమ్, అసోసియేట్ డీన్ డాక్టర్ బి. సౌజన్య, డీన్ స్టూడెంట్ యాక్టివిటీస్ డాక్టర్ డి. కిషోర్, ఎక్స్‌టెన్షన్ ఆఫ్ యాక్టివిటీస్ కన్వీనర్ డాక్టర్ ఐ.వి. వీరాంజనేయులు పాల్గొని విద్యార్థినులకు విలువైన సూచనలు అందించారు.

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.ఆర్. లక్ష్మి దేవరకొండ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శానిటరీ ప్యాడ్లను సరైన విధంగా వినియోగించడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, ఉపయోగించిన ప్యాడ్లను సురక్షితంగా పారవేయడం వంటి అంశాలపై విద్యార్థినులకు సమగ్ర అవగాహన కల్పించారు.

అలాగే ఋతుక్రమానికి సంబంధించి సమాజంలో ఉన్న అపోహలు, అనవసరమైన సిగ్గు, సంకోచాలను తొలగించాల్సిన అవసరాన్ని వివరించారు. విద్యార్థినులకు ఉన్న పలు సందేహాలను నివృత్తి చేసి, ఆరోగ్యకరమైన అలవాట్ల ప్రాధాన్యతను తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, 80 మంది విద్యార్థినులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

